



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 267

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 2 మార్చి 2024


# విద్యారంగంలో మార్పులు తెచ్చాం

- మన ప్రభుత్వంలో విద్య కోసమే రూ.73 వేల కోట్లు
- పామర్రులో అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికం విద్యా దీవెన నిధులు విడుదల చేసిన సీఎం జగన్
- రాష్ట్రంలో 9.45 లక్షల మంది విద్యార్థుల్లో 93 శాతం మందికి విద్యా దీవెన
- రూ.708 కోట్లు విడుదల చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి







**పామర్రు (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** జగనన్న విద్యా దీవెన పథకం అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికం నిధులను ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. కృష్ణా జిల్లా పామర్రులో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ బటన్ నొక్కి నిధులు విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చదువుకుంటున్న 9.45 లక్షల మంది పిల్లల్లో 93 శాతం మంది విద్యా దీవెన పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని సీఎం జగన్ వివరించారు. అక్టోబరు-డిసెంబరు 2023 త్రైమాసికానికి సంబంధించి రూ.708 కోట్లు విడుదల చేశామని చెప్పారు. గత 57 నెలల కాలంలో విద్యా దీవెన రూపంలో రూ.12,609 కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. వసతి దీవెన ద్వారా ఇప్పటిదాకా రూ.4,275 కోట్లు చెల్లించామని తెలిపారు. వసతి దీవెన కింద ఏప్రిల్ లో మరో రూ.1,100 కోట్లు విడుదల చేయనున్నామని సీఎం జగన్ మోహన్ రెడ్డిపేర్కొన్నారు.

**పేదరికం సంకెళ్లు తెంపే కార్యక్రమం :** ఈరోజు మనం చేసే ఈ మంచి కార్యక్రమం, తరతరాల పేదరికం సంకెళ్లను తెంపేసి, చదువులనే సంపదతో పెద్ద చదువుల పునాదుల మీద ఆకాశమే హద్దుగా పేదింటి పిల్లలు ఎదిగేందుకు ఉపయోగపడే ఒక గొప్ప కార్యక్రమం ఈరోజు పామర్రు నుంచి జరుగుతోందన్నారు. పెద్ద చదువులు చదువుకుంటున్న పేదింటి పిల్లల వారి పూర్తి ఫీజులు, పూర్తి డబ్బు మొత్తాన్ని వంద శాతం ఫీజును ఆ పిల్లల తల్లులకే ఇచ్చి, తల్లులే ఆ ఫీజులు కాలేజీలకు కట్టే ఈ జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని గత 57 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతి త్రైమాసికం అయిపోయిన వెంటనే ఆ తల్లులకు జమ చేస్తూ కొనసాగిస్తూ వచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చదువులు చదువుతున్న 9.45 లక్షల మంది పిల్లలకు అంటే పెద్ద చదువులు చదువుతున్న మొత్తం పిల్లల సంఖ్యలో ఏకంగా 93 శాతం మందికి జగనన్న విద్యా దీవెన ద్వారా మంచి చేస్తూ పిల్లల పూర్తి ఫీజును మీ జగనన్న ప్రభుత్వమే కడుతోందన్నారు.

**ఆదాయ పరిమితినీ పెంచాం :** మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఎక్కువ మంది పిల్లలను చదివించాలి, వారు బాగుపడాలి, ఏ పేదవాడూ తన పిల్లల చదువుల కోసం అప్పులపాలయ్యే పరిస్థితి రాకూడదని, మనం వచ్చిన తర్వాత అర్హత ప్రమాణాలను పెంచాం. ఆదాయ పరిమితిని పెంచాం. గతంలో లక్ష రూపాయలకు పరిమితమైన ఆదాయ పరిమితిని ఎస్సీలకు 2 లక్షల దాకా పరిమితమై ఉండేది. మనం వచ్చిన తర్వాత ఏకంగా 2.5 లక్షలకు పెంచి ఈరోజు 93 శాతం మందికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా మంచి చేయ గలిగాం. ఫీజులు కూడా గతంలో మాదిరిగా ఇంతే కడతాం, ఇంత కన్నా ఎక్కువ కట్టాల్సి వస్తే మీ ఆస్తులు అమ్ముకోండి, మీ చావు మీరు చావడం అనే విధానానికి పూర్తిగా స్వస్తి చెప్పాం. పిల్లల చదువుల కోసం ఏ తల్లిదండ్రులూ ఇబ్బంది పడే పరిస్థితి రావద్దని పూర్తి ఫీజును కట్టే కార్యక్రమాన్ని భుజస్కంధాలపై వేసుకున్నామన్నారు. పిల్లలు ఇబ్బంది పడకూడదని ఏ త్రైమాసికం అయిపోయిన వెంటనే తల్లులకు ఫీజులు వేస్తూ కాలేజీల్లో ఫీజులు కట్టించే గొప్ప సంప్రదాయానికి నాంది పలికాం. పిల్లలకు పూర్తి ఫీజులు చెల్లించే విద్యాదీవనే కాకుండా పిల్లలు ఇబ్బంది పడకూడదని, జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రతి పాపకూ, బాబుకూ తల్లిదండ్రులకు మంచి చేసే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 57 నెలలుగా జరిపిస్తున్నామని చెప్పారు.

**తల్లుల జాయింట్ అకౌంటుకు ఏకంగా రూ. 708 కోట్లు :** అక్టోబర్, నవంబర్, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించి పిల్లలకు ఖర్చు అయ్యే పూర్తి ఫీజు రీయింబ్స్ మెంట్‌ను 9.45 లక్షల మందికి మేలు చేస్తూ నేరుగా బటన్ నొక్కి పిల్లల, తల్లుల జాయింట్ అకౌంటుకు ఏకంగా రూ. 708 కోట్లు నేరుగా పంపించడం జరుగుతుంది. ఈ రూ.708 కోట్లతో కలుపుకొని 57 నెలల కాలంలో మీ అన్న ప్రభుత్వం చెల్లించిన పూర్తి ఫీజుల మొత్తాన్ని తీసుకుంటే ఏకంగా 29.66 లక్షల మందికి పిల్లలకు మంచి జరిగిస్తూ జగనన్న విద్యాదీవెన అనే ఒక్క కార్యక్రమం ద్వారా మాత్రమే రూ.12,609 కోట్లు అక్కచెల్లెమ్మల కుటుంబాలకు జమ చేయడం జరిగిందన్నారు. జూలై నుంచి జూన్ దాకా ఉండే విద్యాసంవత్సరం మొదట్లో, చివర్లోనూ ప్రతి ఏప్రిల్ లో ఒక వాయిదా మనం ఇస్తూ వస్తున్న జగనన్న వసతి దీవెన ద్వారా భోజన, వసతి కోసం చెల్లించిన మొత్తం మరో రూ.4275 కోట్లు. ఈ ఏప్రిల్ లో వసతి దీవెన కింద విడుదల చేయనున్న మరో రూ.1100 కోట్లు కలుపుకుంటే విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు పెట్టిన డబ్బు ఏకంగా రూ.18 వేల కోట్లు అన్నారు. ఇలా కేవలం పెద్ద చదువులు చదువుతున్న పిల్లలు బాగుపడాలి, కుటుంబాలు బాగుపడాలి, పిల్లలకు మంచి జరగాలని ప్రతి అడుగూ వేస్తూ వచ్చాం. మనందరి ప్రభుత్వం ప్రతి స్థాయిలోనూ విద్యారంగంలో మార్పులు తీసుకొచ్చామని స్పష్టం చేశారు.

**మన ప్రభుత్వంలో విద్య కోసమే రూ.73 వేల కోట్లు :** ప్రాథమిక స్థాయి నుంచి పెద్ద చదువుల వరకు విద్యారంగంలో వివిధ పథకాల మీద 57 నెలల కాలంలోనే మనందరి ప్రభుత్వం చేసిన ఖర్చు కేవలం పథకాల మీదనే రూ.73 వేల కోట్లు చేశాం. గవర్నమెంట్ రంగంలో ఉన్న టీచర్లకు ఇచ్చే జీతాలు కాక కేవలం పిల్లల చదువులు బాగుపడాలని, కేవలం పథకాల మీద ఖర్చు చేసిన సొమ్ము ఈ 73 వేల కోట్లు. ఇది పేద, మధ్య తరగతి కుటుంబాల మెరుగైన జీవితం కోసం మనం చేసిన హ్యూమన్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ అన్నారు. పేద కుటుంబాల్లో ప్రతి పాపా, ప్రతి బాబూ గొప్ప చదువులతో గొప్ప డిగ్రీలతో ఇంజనీర్లుగానూ, కలెక్టర్లుగానూ, డాక్టర్లుగానూ, పెద్ద పెద్ద కంపెనీల్లో సీఈవోలుగానూ వారంతా పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయాలని ఆ కుటుంబాల తలరాతలన్నీ మారాలని, భవిష్యత్ బాగుండాలని అడుగులు వేస్తూ వచ్చామన్నారు.

# వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటున్నారు

- గవర్నర్‌కు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లేఖ



**అమరావతి,కలంకౌంటర్ :** తెలుగు దేశం పార్టీ నేతలు, కార్యకర్తల అణచి వేతే లక్ష్యంగా అధికార పార్టీ అక్రమ కేసులు పెడుతోందని గవర్నర్‌కు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. ప్రభుత్వం వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటూ టీడీపీ నేతలను వేధిస్తోందని లేఖలో పేర్కొన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడి అక్రమ అరెస్టును ప్రస్తావిస్తూ ఏపీఎస్‌డీఆర్ఐ దుర్వినియోగంపై మండిపడ్డారు. ప్రభుత్వ విభాగాల ద్వారా టీడీపీ నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీఎస్‌డీఆర్ఐ ద్వారా తెలుగుదేశం నేతలను బెదిరించి ఆర్థికంగా, రాజకీయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోందని లేఖలో పేర్కొన్నారు. అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వరరెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకొని టీడీపీ నేతలను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కూడా ఈ విభాగం ద్వారా కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారన్న చంద్రబాబు మళ్లీ ఇప్పుడు ప్రత్తిపాటి కుమారుడు శరత్‌ను కేసులో ఇరికించి అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శరత్ ఆ సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారని గుర్తు చేశారు. కేవలం తెదేపా నేతలను వేధించడమే ఏపీఎస్‌డీఆర్ఐ పనా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం సీఐడీని జేబు సంస్థగా మార్చుకుని ఇప్పటికే ప్రత్యర్థి పార్టీ నేతలను కేసులు పెట్టి వేధిస్తోందన్నారు. ఏపీఎస్‌డీఆర్ఐ వేధింపులు భరించలేక పలువురు వ్యాపార వేత్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారని గుర్తు చేశారు.

# పవన్ ఎవరితో తిట్లు తిన్నారో చెప్పాలి : ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి




**అమరావతి,కలంకౌంటర్ :** అమరావతిలో మార్చి 2, 3 తేదీల్లో బీజేపీ ముఖ్య నేతల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలకు బీజేపీ జాతీయ సహ సంఘటన్ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ హాజరు కానున్నారు. ఈ సమావేశాలకు రావాలని బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ నేతలకు, జిల్లా ముఖ్య నేతలకు ఆహ్వానాలు వెళ్లాయి. ఈ సమావేశాల్లో పొత్తులపై చర్చించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి మీడియా తో మాట్లాడుతూ పొత్తులకు సంబంధించి పవన్ కల్యాణ్ అధిష్ఠానం అనే పదాన్ని ఎక్కువగా వాడుతున్నారు. ఆయన పదేపదే అధిష్ఠానం అని అంటున్నారు? అని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. ఈ ప్రశ్న పవన్ కల్యాణ్ నే అడగాలని పురందేశ్వరి బదులిచ్చారు. పై నుంచి తిట్లు తింటున్నానని కూడా పవన్ కల్యాణ్ చెబుతున్నారు. దీనిపై మీరేమంటారని ఆ మీడియా ప్రతినిధి మరోసారి పురందేశ్వరిని అడిగారు. అందుకు పురందేశ్వరి స్పందిస్తూ 'దానికి కూడా వివరణ ఆయనే ఇవ్వాలి. నేను కాదని స్పష్టం చేశారు. ఏపీలో బీజేపీ-జనసేన పొత్తు కొనసాగుతుందా?. బీజేపీ-జనసేన-టీడీపీ పొత్తు ఏర్పడే అవకాశాలు ఉన్నాయా? అని మీడియా ప్రతినిధి ప్రశ్నించగా పొత్తులను తమ అగ్రనాయకత్వం నిర్ణయిస్తుందని పురందేశ్వరి పునరుద్ఘాటించారు.

# ఏపీలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు అదనపు బాధ్యతలు

**గుంటూరు,కలంకౌంటర్ :** ఏపీలో కొందరు సీనియర్ ఐఏఎస్ అధికారులకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ఆ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ గా కె.కన్నబాబు నియమించారు. ఇప్పటివరకు ఈ పోస్టులో ఉన్న బుడితి రాజశేఖర్ ను జీఏడీ (సాధారణ పరిపాలన శాఖ)లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. కన్నబాబుకు టూరిజం కార్పొరేషన్ ఎండీ, టూరిజం సీఈవోగా అదనపు బాధ్యతలు కేటాయించారు. జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ కు పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. మత్స్యశాఖ కమిషనర్ గా ఏ.సూర్యకుమారిని నియమించారు. కె.హర్షవర్ధన్ కు అదనంగా మైనారిటీ సంక్షేమశాఖ బాధ్యలు కేటాయించారు. మురలీధర్ రెడ్డికి సెర్ప్ సీఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వెంకటరమణారెడ్డికి సీసీఎల్‌ఏ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.



సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన జనసేన పీఏసీ మెంబర్, ఆచంట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చేగొండి సూర్యప్రకాష్

-తాడేపల్లి,కలంకౌంటర్ :

# జగనన్న ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం - మంత్రి తానేటి వనిత





**దేవరపల్లి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వంగా పనిచేస్తుందని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. రైతులందరూ సంతోషంగా ఉండాలి, వ్యవసాయం అంటే పండగలా చేసుకోవాలని అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలను జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం హోం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... విత్తనం దగ్గర నుంచి పంట విక్రయం వరకూ అన్ని వేళలా రైతులకు జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా పండిన ధాన్యాన్ని మంచి గిట్టుబాటు ధరతో ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. నవరత్నాలలో భాగంగా రైతు భరోసా సాయం కింద దేశంలో ఎక్కడా లేనివిధంగా కౌలు రైతులకు సైతం సంవత్సరానికి రూ.13,500 చొప్పున అందిస్తున్నామన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన ప్రభుత్వంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని హోంమంత్రి తానేటి వనిత తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి తానేటి వనిత



**దేవరపల్లి,కలంకౌంటర్ :** రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత శుక్రవారం నల్లజర్ల మండలం పర్యటనలో భాగంగా గౌరీపట్నం వెళ్తున్నారు. మార్గమధ్యలో దుద్దుకూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక ద్విచక్ర వాహన దారుడికి గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న తానేటి వనిత వెంటనే కాన్వాయ్ ఆపి క్షతగాత్రుడుని పరామర్శించారు. కంగారుపడాల్సిన అవసరం లేదని అతనికి దైర్యం చెప్పారు. తన వ్యక్తిగత సిబ్బంది, భద్రతా సిబ్బందితో క్షతగాత్రుని ఆసుపత్రికి తరలించి వైద్యం అందిన తర్వాత వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆదేశించారు. అనంతరం క్షతగాత్రుడు లింగాల వెంకట్రావు దుద్దుకూరు కు చెందిన క్వారీలో పనిచేసే వ్యక్తిగా గుర్తించారు.

## తిరుణాల మహెూత్సవ వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులు పిన్నెల్లి



**కారంపూడి (పల్నాడు జిల్లా),కలంకౌంటర్ :** కారంపూడి మండలం ఒప్పి చర్ల గ్రామంలోని శ్రీ మద్ది విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తిరణాల మహెూత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శ్రీ మద్ది విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. దేవాలయం విశిష్టతను ఆచారవంతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో 2024 లో సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గం నుండి పోటీ మళ్లీ ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం అని ఈ సందర్భంగా తెలియజేశారు. మాచర్ల నియోజకవర్గ ప్రజలందరూ మళ్ళీ ఆశీర్వదించాలంటూ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కోరారు.

## ఆలయ పున:నిర్మాణానికి చిన్ని విరాళం



**జంగారెడ్డిగూడెం,కలంకౌంటర్ :** పట్టణంలో శ్రీ సీతారామ స్వామి ఆలయ పునః నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ 1 లక్షా 1116 విరాళం ఆలయ అధికారికి అందజేశారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** లింగసముద్రం మండలంలోని మాలకొండ రాయుని పాలెం, లింగసముద్రం, పెంట్రాల గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన శాసనసభ్యులు మహీధర్ రెడ్డి.

## ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత మమతా బెనర్జీ కి లేదు - వాణి వెంకట్

**గుంటూరు,కలంకౌంటర్ :** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కి లేదని గుంటూరు జిల్లా బిజెపి మహిళా ఉపాధ్యక్షురాలు త్రిపురమల్లు వాణి వెంకట్ అన్నారు. ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి పిలుపుమేరకు పశ్చిమ బెంగాల్లో మహిళలపై జరుగుతున్న నిరసనగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షుడు వనమా నరేంద్ర గారి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు త్రిపురమల్లు వాణి వెంకట్ పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వంలోనే మహిళా సాధికారత: యార్లగడ్డ







**గన్నవరం,కలంకౌంటర్ :** రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మహిళా సాధికారత వెల్లివిరిసిందని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలోని ఏబీ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం ఉదయం తెలుగు మహిళ ఆధ్వర్యంలో 'మీతో మీ నాయకుడు' చర్చావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ మహిళలనుద్దేశించి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై లైంగిక దాడులు పెరిగిపోయాయని, దేశం మొత్తం మీద చుస్తే మన రాష్ట్రంలోనే మహిళలపై ఎక్కువ దాడులు జరగటం సిగ్గుచేటు అన్నారు. ప్రతిరోజు రాష్ట్రంలో ఏదో ఒక చోట మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు మహిళల కోసం ప్రత్యేక చట్టాలు చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టి మహిళల ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేశారని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పథకాలు రూపొందించారని గుర్తు చేశారు. మహిళలకు రుణ వసతి కల్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు టిడిపి ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు.మహిళల ఆర్థిక స్వాలంబనకు తెలుగు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. విద్యార్థినిలను ఐటీ వైపు ప్రోత్సహించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పురుషులతో సమానంగా మహిళలు కూడా సాఫ్ట్వేర్ రంగంలో రాణిస్తున్నారని విదేశాల్లో సైతం పెద్దపెద్ద ఉద్యోగాలు చేస్తూ తమకాళ్లపై తమ నిలబడటమే కాకుండా కుటుంబానికి,దేశాభివృద్ధికి సహకరిస్తున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో మహిళలు అంతా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉండి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పరంగా వెనుకబడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే సత్తా చంద్రబాబు నాయుడుకి మాత్రమే ఉందని ఆయన పేర్కొన్నారు. విభజన కారణంగా నష్టపోయిన రాష్ట్రాన్ని ఐదేళ్లలో అభివృద్ధి పదంలో నిలబెట్టారని గుర్తుచేశారు. ఇటీవల కాలంలో గన్నవరం నియోజకవర్గంలో అరాచకశక్తుల ఆగడాల అధికమయ్యాయని వీటిని అరికట్టి ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గన్నవరంలో టిడిపి ఆఫీసును ద్వాంసం చేయటమే కాకుండా టీడీపీ శ్రేణుల పైన అమాయకుల పైన అక్రమ కేసులు పెట్టి ఈ ప్రభుత్వం వేధింపులు గురిచేసిందని, లోకేష్ పాదయాత్ర సందర్భంగా రంగన్న గూడెం గ్రామంలో అక్రమ కేసులతో తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టేందుకు అందరూ ముందుకురావాలని కోరారు. తనకు ఒక అవకాశం ఇస్తే గన్నవరంలో పూర్వపు ప్రశాంత వాతావరణ నెలకొల్పి అరాచక శక్తులు ఆగడాల అరికడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ ముల్పూరి సాయి కళ్యాణి, మండవ లక్ష్మి, చిక్కవరపు నాగమణి, మండవ రమ్య, గరికిపాటి నాగా లక్ష్మి, పొదిలి లలిత, కంబంపాటి లక్ష్మి, బస్సే సరిత, గుజ్జరలపూడి అజిత, కోనేరు రమమణి, చట్టు నాగమణి, వెంకటేశ్వరమ్మ, సుభాషిణి, క్రాంతి,మల్లేశ్వరీ,రాధికా, శాంతమ్మా, వెంకట దుర్గ, సులోచన, దామాయతి,గుడ్డేటి సుమతి, పొట్లూరి జ్యోతి, బేతల ప్రమీలరని, వల్లభనేని నాగమణి, చిన్నం శ్రీదేవి, వడ్డీల్లి లక్ష్మి, అదేవిధంగా గన్నవరం నియోజకవర్గ జనసేన వీరమహిళలు ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు రూరల్ మండల మహిళా అధ్యక్షురాలు మేకల స్వతి, సంధ్య,పుణ్యవతి, సగరబోయిన శుభాషిణి, చింతగాళ్ళు కుమారి, దుంపల సంధ్యరాణి , తిరుమారెడ్డి సంతోషకుమారి, తదితరులు పాల్గొన్నారు......

## నూతన మండల అధ్యక్షునిగా గా రామరాజు,ఉపాధ్యక్షులుగా సింధు

● విధేయత కు, విశ్వసనీయత కు నిదర్శనం ● అనుకున్న మాట నిలబెట్టుకున్న కోనా ● రాముని పట్టాభిషేకం తో మారిన రాజకీయ పరిణామాలు● కష్టమైన, క్లిష్టమైన పరిస్థితి లో మాట నిలబెట్టుకున్న కోనా





**పిట్టలవానిపాలెం,(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** బాపట్ల నియోజకవర్గంలో పిట్టలవాని పాలెం మండలానికి రాజకీయంగా ఒక ప్రత్యేకత ఉంది. గత ఎన్నికల్లోఈ మండలం లో వైసీపీ పై చేయి సాధించి తమ నాయకున్ని విజేతగా నిలిపింది. అప్పటి నుండి ఎం ఎల్ ఏ గా గెలిచినకొన తాను తన అనుంగ అనుచరులకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కోటిగా నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో నే పిట్టలవాని పాలెం ఎంపీపీ గా మొదటి రెండున్నర సంవత్సరాలు బాజీ ని కొనసాగలి అని సూచించారు. తరువాత రెండున్నర సంవత్సరాలు ఉపాధ్యక్షుడు దెందుకూరి సీతారామరాజు ఎంపీపీ గా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. అనుకున్న మాట ప్రకారం శుక్రవారం ప్రస్తుత ఎంపీపీ బాజీ తన ఎంపీపీ పదవికి రాజీనామా చేసి ఉపాధ్యక్షుడు అయి న సీతారామ రాజుకు బాధ్యతలు అప్పగించారు.ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ సాధారణంగా ఈ నిర్ణయం ఎంతో సాహసోపేతం అంటూ కోనాకు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాను నమ్మిన వారిని వదులుకోవడం ఇష్టం లేక రాబోవు రోజుల్లో మాజీ ఎంపీపీ కి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఇస్తానని మాట ఇచ్చినట్లు సమాచారం.ఏది ఏమైనా రాబోవు ఎన్నికల్లో ఇటు ప్రతిపక్ష అభ్యర్థి పిట్టల5పాలెం మండల స్థానికుడు అదే విధంగా ఎంపీపీ కూడా అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అవటం తో రాజకీయం రసకందాయం లో పడింది. దీనికి ప్రధాన కారణం ప్రతి పక్ష పార్టీ లో బహునాయకత్యంఅవటం తో పార్టీ కోసం కష్టపడి కష్టకాలం లో పార్టీ ని మోసిన వారిని దూరం చేయటం తోఅసమ్మతి పెరిగింది. ఈ క్రమంలో రామరాజుకి ఎంపీపీ ఇవ్వటం అసహనం లో ఉన్న సీనియర్ నాయకులు ఇప్పుడు రామరాజు వైపు మొగ్గుచూపే అవకాశం ఉంది అని సమాచారం. దీనికి ప్రధానంగా సూత్రధారి, పాత్రధారి ఆ పార్టీ లో ఉంది ప్రాస్టి5హవా ఆడిగిస్తున్నారని ప్రజలు చెవులు కోరుకుంటున్నారు. ప్రతి పక్ష పార్టీ లో ఇలాగే కొనసాగితే నమ్మిన నాయకుని చివరకు భంగం కలగక తప్పదు అని విశ్లేషకుల భావన.దీనికి తోడు భవనం వారి పాలెం లో అక్కడి ఎంపీటీసీ దొంతి రెడ్డి సింధు కు మండల ఉపాధ్యక్ష.పదవి ఇవ్వటం తో సర్వత్రా చర్చ సాగుతోంది. ఇది కదా రాజకీయం అంటు నాయకులు ఆశ్చర్యం కి లోనవ్వుతున్నారు. ఏది ఏమైనా అధికార ప్రతిపక్షపార్టీ లు మాత్రం ఎత్తులు కి పై ఎత్తులు వేస్తూ ఒకే సామాజిక వర్గానికి ఇటు ఎంపీపీ పదవి అటు ఎం ఎల్ ఏ అభ్యర్థి కట్టబెట్టడం వారికి ప్రజల్లో ఉన్న ఆదరణ ను గుర్తు చేస్తుంది అనిప్రజలు అంటున్నారు.ప్రతి8పార్టీ లో ఇలాగే పరిణామాలు ఉంటే రాబోవు ఎన్నికల్లో రామరాజు హవా సాగటం ఖాయం అంటూ ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

## సునీత ఎవరి ప్రతినిధో తెలిసిపోయింది

● ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



**గుంటూరు,కలంకౌంటర్ :** నేటితో సునీత ముసుగు తొలగి పోయిందని, ఆమె ఎవరి ప్రతినిధో స్పష్టమైందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సునీత ఎవరికి కృతజ్ఞతలు చెప్పారో అందరూ చూశారని, చంద్రబాబు చేతిలో సునీత కీలుబొమ్మలా మారారని సజ్జల విమర్శించారు. నాడు వివేకా హత్య జరిగినప్పుడు ముఖ్య మంత్రిగా వున్నది చంద్రబాబేనని, ఇది నాలుగైదు రోజుల్లో తేలిపోవాల్సిన కేసు అంటున్నప్పుడు సునీత ప్రశ్నించా ల్సింది చంద్రబాబునే కదా? అని సజ్జల వ్యాఖ్యానించారు. తండ్రిని అంతమొందించిన వ్యక్తిని సునీత అక్కున చేర్చుకుంటున్నారని, ఇదంతా రాజకీయ కుట్ర కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా ఓటమికి చంద్రబాబు, బీటెక్ రవి కారణం. వాళ్లతో ఇప్పుడు సునీత జట్టు కట్టారు. తాను ఎవరి ప్రతినిధినో సునీత చెప్పకనే చెప్పారని సజ్జల విమర్శించారు. వివేకా హత్యలో సునీత కుటుంబ సభ్యులు కూడా అనుమానిత వ్యక్తులేనని పేర్కొన్నారు.

## అవినీతి నేతలను ప్రజలు ప్రశ్నించాలి - ఎల్ వి సుబ్రమణ్యం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ప్రజాస్వామ్యం వికసించాలంటే అవినీతిపరులైన రాజకీయ నేతలను, ప్రజా ప్రతినిధులను ప్రజలు ప్రశ్నించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ చీఫ్ సెక్రటరీ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఉపాధ్యక్షులు ఎల్.వి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈనెల 1వ తేదీన మచిలీపట్నంలోని శ్రీ పద్మావతి మహిళా హిందూ కళాశాల సెమినార్ హాల్లో ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం అనే అంశంపై జరిగిన కళాజాతకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్లో ఓటర్ల దొంగలు ఉన్నారని, నిరంతరం తమ ఓటు ఉందో లేదో చూసుకోవాలన్నారు. నేడు మన సమాజంలో భావ వ్యక్తికరణకు స్వేచ్ఛ లేదని ప్రజలందరికీ, సమాన హక్కులు లభించడం లేదని, కొండలు తవ్విస్తున్నారని, చెట్లను నరికి వేస్తున్నారని, ఇసుక దోపిడి, మద్యం మాఫియా కొనసాగుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. గర్వించదగ్గ తెలుగుజాతి అభివృద్ధిలో వెనుకబడుతున్నదని ,ప్రశ్నించే తత్వం ప్రజలలో పెంపొందించాలని కోరారు. గెలుపే లక్ష్యంగా వందలాది కోట్లు వెచ్చిస్తూ కుల, మత ప్రలోభాలను ప్రేరేపిస్తూ రాజకీయ నేతలు, ఓటర్లను సంతలో వస్తువుగా మారుస్తున్నారని అన్నారు. చట్టసభలలో చట్టాల రూపకల్పనలో ఎలాంటి పాత్ర ఉండటం లేవని అధికారులను బదిలీలపై, దనార్జన పై దృష్టి పెట్టుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ, బూతులు మాట్లాడే రాజకీయ నేతలను పోలింగ్ బూతులు లో తిరస్కరించాలని కోరారు. అధికార యంత్రాంగం, అధికార పార్టీ నేతలకు తొత్తులుగా మారి ఓటర్ల జాబితాను లోపభూఇష్టంగా మార్చినారని అన్నారు. ప్రజల సొమ్ముతో వేతనాలు పొందుతున్న వాలంటీర్లను పోలింగ్ ఏజెంట్లుగా, ఎన్నికల సైన్యంగా వాడుకోవాలని భావించడం ప్రజాస్వామ్యస్ఫూర్తికి భిన్నంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ధన్వంతరి ఆచార్య లంకి శెట్టి బాలాజీ ఆర్ కోటేశ్వరరావు ఎన్ సుందర్రాం కారుమూరి రాజేంద్రప్రసాద్ వేము కోటేశ్వరరావు తంగలవారి బాబు పిబి ఫణికుమార్ పోతురాజు తదితరులు ప్రసంగించారు. రంగం రాజేష్ బృందం ఓటర్ల చైతన్యంపై ఆట మాట పాటలతో సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు సబికులను ఆలోచింపజేశారు

## ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న వల్లూరి కోటేశ్వరరావు



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ ఆత్మీయత సమ్మేళనం కార్యక్రమం వైయస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎమ్మెల్సీ లేళ్ల అప్పి రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ సిద్ధవటం యానాదయ్య, ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండమూల పుల్లయ్య తో కలసి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ ప్రధాన కార్యదర్శి వల్లూరు కోటేశ్వరరావు పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు వైఎస్ఆర్సిపి పార్టీ ఎంతో మేలు జరిగిందని, మునుముందు జగన్మోహన్ రెడ్డి నాయి బ్రాహ్మణ చట్టసభల్లోకి శాసనమండలం ద్వారా తీసుకొస్తారని ఆశిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఆర్ఎంపీ లకి, పిఎంపి లకి ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ జారీ చేస్తాను అని చెప్పిన మన ప్రియతమ నాయకులు అప్పటి ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని తలపెట్టి ఈ కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఆయన స్వర్గీయులు అయినారు తర్వాత ప్రభుత్వం చంద్రబాబునాయుడు ఈ ఆర్ఎంపి పిఎంపి ట్రైనింగ్ అని తుంగలో తొక్కారు కావున మళ్లీ జగన్మోహన్ రెడ్డి దీన్ని అమలు చేసి సర్టిఫికెట్లు జారీ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మార్కాపురం రామారావు , ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కోశాధికారి వేణు , కళాకారుల సంఘం అధ్యక్షులు కరేటి సుబ్బారావు , ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ యువజన కార్యదర్శి చింతలపూడి సురేష్ , కందుకూరు పట్టణ నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు

## ఫ్లూటు జింక ముందు ఊదు సింహం ముందు కాదు - డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**కొండపి, కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ నాయకులను బెదిరిస్తే భయపడతారనుకోవడం జగన్మోహన్ రెడ్డి మూర?త్వం అని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డా"డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు తనయుడు శరత్ అక్రమ అరెస్టు ను స్వామి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఎం జగన్మోహన్ రెడ్డి అందరికీ అవినీతి మరకలు అంటించాలని చూడ్డం విడ్డురంగా ఉందన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి గా పత్తిపాటి పుల్లారావు పేరు ప్రకటించగానే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ అరెస్ట్ కు తెరలేపడం చుస్తే వైసీపీ ప్రభుత్వం ఓటమి భయంతో ఉందని ప్రజలకు అర్థం అవుతోందన్నారు. మొన్న తాడేపల్లిగూడెం లో జరిగిన టీడీపీ జేనసేన జెండా కార్యక్రమం దిగ్విజయం కావడంతో వైసీపీ పార్టీ లో ఎమ్మెల్యే అభ్యర్థులగా ఉండటానికి భయపడుతున్నారని ఎద్దవాచేశారు. 2024 ఎన్నికల్లో టీడీపీ జేనసేన కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించడం ఖాయమని ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు రావడం తధ్యమని తెలిపారు.



# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**శ్రీశైలం,కలంకౌంటర్ :** మల్లికార్జునుడు కొలువైన శ్రీశైలం మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, ఈవో పెద్దిరాజు, అర్చకులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేశారు. శివ సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవచనం, చండీశ్వర పూజ చేసి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించనున్నారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. శనివారం నుంచి స్వామి, అమ్మవార్లకు వాహన సేవలు, గ్రామోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో స్వామి, అమ్మవార్ల వైభవాన్ని తిలకించేందుకు నల్లమల అడవుల గుండా భక్తులు పాదయాత్రగా తరలివస్తున్నారు. ఈ నెల 11 వరకు శివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. 2న భృంగి వాహన సేవ, 3న హంస వాహన సేవ, 4న మయూర వాహన సేవ, 6న రావణ వాహన వాహనం, పుష్పపల్లకి సేవ, 7న గజ వాహన సేవ, 8న నందివాహన సేవ, 9న రథోత్సవం, తెప్పోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# పాత్సా పురం నుండి 50 కుటుంబాల కు టిడిపితీర్థం..





**బంటుమిల్లి,కలంకౌంటర్ :** పెదన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం చిన్న పాండ్రాక పంచాయతీ పాశ్చాపురం దళితవాడకు చెందిన 50 కుటుంబాల వారు సుమారు 100 మంది శుక్రవారం తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకు న్నారు. జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడిఅభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సమ క్షంలో వీరు టిడిపి పార్టీ తీర్థం తీసుకున్నారు. వీరు గతంలో వైసిపి లో వున్నా మని, వైసీపీ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే నిధులు ఇవ్వకుండా మళ్లించినందుకు మాకు చాలా బాధాకరంగా ఉందనీ అందుకే వైసీపీ ప్రభుత్వాన్ని వదిలి తెలుగుదేశం పార్టీలోకి చేరటం జరిగింది అని ఎం సుబ్ర హ్మణ్యం ఈ సందర్భంగా చెప్పాడు. వీరందరూ మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు ,జనసేన పార్టీ అధ్యక్షులు పాశం నాగమల్లేశ్వరరావు ,బంటుమిల్లి మండల పార్టీ అధ్యక్షుడు కొనప రెడ్డి వీరబాబు ల సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు.. తెలుగుదేశం పార్టీ లోచేరిన వారిలో ఎం ఆం జనేయులు ,ఎం సుబ్రహ్మణ్యం, మరియదాసు ,,జి రాజు ,డి సాల్మన్ రాజు ,ముత్యాల ఆంజనేయులు, గొల్లపల్లి రాజు, మైనాబాతుల జ్ఞాన ప్రకాశరావు, కొనాల చిన్న వెంకటేశ్వరరావు, తంగిరాల వంశీ , దాసరి విక్టర్ బాబు, సోమల రాంబాబు, జల్లుల వెంకటేశు ,కనకవల్లి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పడవల రామకృష్ణ ,టిడిపి నాయకులు పడమట మోహన్ రావు ,షాకీర్, వాజిద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాచవరంలో బాల్య వివాహాలపై అవగాహన



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు మండలం మాచవరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై సాంస్కృతిక కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.బాల్యవివాహాలు జరిపించిన ప్రోత్సహించిన చట్టరీత్యా నేరమని బాల్యవివాహాలు జరిపిస్తే జరిగే అనర్థాలను గురించి వివరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యవివాహాలు చేయకూడదని 18 సంవత్సరాల వయసు వచ్చేంతవరకు అమ్మాయిలకు వివాహం చేయకూడదని తెలిపారు. బాల్య వివాహాలు జరిపిస్తే జరిగే నష్టాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు సిడిపిఓ శర్మిష్ట , సూపర్వైజర్ ప్రభావతి,సచివాలయం పంచాయతీ సెక్రెటరీ అంజయ్య, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి చే మున్సిపల్ షాపింగ్ సముదాయం ప్రారంభం



**కందుకూరు,కలంకౌంటర్ :** నేడు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు కందుకూరు పట్టణంలో రైతు బజారు పక్కన ఉన్న పాత లారీ స్టాండ్ లో నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభించెదరు.

# రాజుల కోట బద్దలు కొట్టిన వీరభద్రుడు..!

**విజయనగరం,కలంకౌంటర్ :** ఏపీ రాజకీయల్లో ఒక ప్రత్యేకత కలిగిన నియోజకవర్గం విజయనగరం. తొలి నుంచి రాజ వంశీకులకు రాజకీయంగా కంచుకోటగా నిలిచింది. అలాంటి కోట పైన కొలగట్ల వీరభద్రస్వామి విజయకేతనం ఎగుర వేసారు. విజయనగరం నుంచి టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజు ఏడు సార్లు విజయం సాధించారు. అలాంటి నియోజకవంగంలో 2004 లో స్వతంత్ర అభ్యర్థిగా కొలగట్ల వీరభద్రస్వామి స్వతంత్ర అభ్యర్థిగా తొలిసారి విజయం సాధించి తన సత్తా చాటారు.

**నాలుగు దశాబ్దాల అనుభవం :** కోలగట్ల వీరభద్రస్వామి 1983లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 1985లో కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్గా, 1987లో విజయనగరం మున్సిపల్ కౌన్సిలర్గా, 1988లో అర్బన్ బ్యాంకు అధ్యక్షునిగా పని చేశాడు. కోలగట్ల వీరభద్రస్వామి1989, 1994,1999లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఓడిపోయారు. కోలగట్ల వీరభద్రస్వామి 2004లో మాత్రం అసెంబ్లీకి ఎన్నికయ్యారు. తిరుగులేని నేతగా ఉన్న పూసపాటి అశోక్ గజపతి రాజు పై గెలిచి వార్తల్లో నిలిచారు. 2009 ఎన్నికల్లో ఓడిపోయారు. 2013లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలతో పాటుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా పని చేశారు. 2014లో కాంగ్రెస్ కు రాజీనామా చేసి వైసీపీలో చేరారు.

**రాజకీయంగా గుర్తింపు :** జగన్ కు దగ్గరయ్యారు. వీరభద్రస్వామిపైన నమ్మకంతో 2014లోనే వైసీపీ సీటు ఇచ్చారు. ఆ ఎన్నికల్లో ఓడినా నియోజకవర్గంలోనే ప్రజల మధ్యనే ఉన్నారు. 2015 లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికయ్యారు. దీంతో 2019 ఎన్నికల్లో తిరిగి అసెంబ్లీకి పోటీ చేసారు. అశోక్ గజపతి రాజు కుమార్తె అదితి పైన 6,400 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పని చేసారు. జిల్లా నేతలతో సత్సంబంధాలు..నిత్యం ప్రజల మధ్యనే ఉండే నేతగా వీరభద్ర స్వామికి గుర్తింపు ఉంది. ఫలితంగా వీరభద్ర స్వామికి సీఎం జగన్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా అవకాశం కల్పించారు. పార్టీకి అన్ని రకాలుగా అండగా నిలుస్తున్న నేతగా జగన్ వద్ద వీరభద్ర స్వామికి ప్రత్యేక గుర్తింపు ఉంది.



**భారీ మెజార్టీ లక్ష్యంగా :** ఇక వచ్చే ఎన్నికల్లో తిరిగి గెలిచేందుకు వీరభద్రస్వామి ఇప్పటికే ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. టీడీపీ నుంచి మరోసారి అదితి పోటీ చేయనున్నారు. గత అయిదేళ్ల కాలంలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం నియోజకవర్గంలో దాదాపు 90 శాతం మందికి అందింది. ఇప్పటికే వీరభద్రస్వామి ప్రతీ ఇంటికి వెళ్లారు. ప్రతీ గడపకు అందుతున్న సంక్షేమాన్ని వివరిస్తున్నారు. ప్రతీ ఓటరుతో ప్రత్యక్ష సంబంధాలు ఇప్పుడు వీరభద్ర స్వామికి కలిసొచ్చే అంశం. నాలుగు దశాబ్దాలుగా విజయనగరం రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు, పట్టు సాధించిన వీరభద్ర స్వామి వచ్చే ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూనే భారీ మెజార్టీ కోసం కొత్త ప్రణాళికలు అమలు చేస్తున్నారు. దీంతో, విజయనగరంలో ఎన్నికల ఫలితం పైన ఆసక్తి కొనసాగుతోంది.

# సీజ్ చేయబడ్డ వాహనాలు మార్చి 6న వేలం - ఎంవి ఐ షేక్ మహమ్మద్ రఫీ



**కందుకూరు,కలంకౌంటర్ :** రవాణాశాఖ వారిచే తనిఖీలు నిర్వహించి నిర్బంధించిన వాహనములను ఇంకను విడుదల చేసుకోకుండా ఉన్న నిర్బంధించిన వాహనములను ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా వివిధ ప్రాంతాలలో కందుకూరు ఆర్టీసీ డిపో నందు,కందుకూరు మోటర్ వాహన తనిఖీ అధికారి కార్యాలయం నందు ఉన్న వాహనములను తేదీ 06.03.2024 ఉదయం 11:00 గంటలకు కందుకూరు మోటార్ వాహనం తనికి అధికారుల వేలం వేయుటకు నిర్ణయించినారు. వాహనం యొక్క నెంబర్ మోడల్ తయారు చేసిన కంపెనీ వివరాలు ఆఫీస్ నోటీస్ బోర్డ్ నందు ఉంచడమైనది కందుకూరు ఎంవిఐ షేక్ మొహమ్మద్ రఫీ తెలిపారు.పైవేలమును నిర్బంధిత వాహనములను అవి ఉన్న స్థలము యందు ముంచి కందుకూరు మోటారు వాహనమున తనిఖీ అధికారి వారి కార్యాలయం నుండి వేలం నిర్వహించబడును. వేలంలో పాల్గొన సభ్యులు రూ.5000/- డిపాజిట్ గా డీడీ లేదా క్యాష్ రూపంలో ఎస్ ఆర్ టి ఏ కావలి వారి పేరున చెల్లించవలెను. తదుపరి వేలంలో గెలిచిన సభ్యులు వారి పాడిన మొత్తమునకు 18% %వా% చెల్లించవలెను. నిర్దేశిత పార్కింగ్ ఫీజ్ చెల్లించవలెను. వేలము నిర్వహించిన రోజే బిడ్ రుసుములో సగభాగం కార్యాలయంలో డీడీ లేదా నగదు రూపంలో జమ చేయవలెను తేదీ 15.03.2024 లోపల మిగతా పైకము చెల్లించవలెను. అటుల చెల్లించని పక్షమున కట్టిన సగభాగం తిరిగి ఇవ్వబడదు. వేలం నిర్ణయించు మరియు రద్దుచే అధికారంలో కావలి ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వారు కలిగి ఉన్నారు. పై వేలం పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ చట్టంలో ఉన్న అంశముల పరిధిలో నిర్వహించబడుతుందని తెలియజేయడమైనది. ఈ వేళలో పాల్గొనేవారు జీఎస్టీ నెంబరు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎంవి ఐ షేక్ మొహమ్మద్ రఫీ తెలియజేశారు.

# లోకేష్ శంఖారావం సభలను జయప్రదం చేయండి

● బెజవాడ ప్రసాద్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



**కందుకూరు,కలంకౌంటర్ :** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నేత నారా లోకేష్ రానున్న ఎన్నికలలో విజయమే లక్ష్యం గా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న శంఖారావం సభలను జయప్రదం చేయాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ పిలుపునిచ్చారు, మొదటి విడతలో ఉత్తర ఆంధ్రలో దిగ్విజయం గా నిర్వహించి, 3 వ తేదీ, ఆదివారం నుండి ఉమ్మడి ప్రకాశం జిల్లా లో యువ శంఖారావం సభలను పునః ప్రారంభం చేస్తున్నారని వాటిలో పెద్ద ఎత్తున తెలుగు దేశం, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యువత, విద్యార్థులు, రైతులు పాల్గొని జగన్ రెడ్డి దుర్మార్గపు పాలను ఎండగడుతూ, తెలుగు దేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు, నారా లోకేష్ యువ గళం పాదయాత్రతో రాష్ట్రం లో జరుగుతున్న అరాచక పాలనను, అవినీతి, అక్రమాలను ఎత్తిచూపి, జగన్ రెడ్డి రాక్షస పాలన నుండి ఈ రాష్ట్రాన్ని కాపాడేది తెదేపా, జనసెన కూటమెనని నిరూపించారని, ఇప్పుడు ఈ శంఖారావం సభలతో రాష్ట్ర వ్యాప్తంగా వున్న తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలను రానున్న ఎన్నికలకు సమాయత్తం చేసి ఈ దుర్మార్గపు ప్రభుత్వం పై ఏ విధంగా పోరాడి, రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించాలనే అంశాలపై నారా లోకేష్ దిశానిర్దేశం చేసి రానున్న ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారని ఈ సభలలో పెద్దఎత్తున తెదేపా, తెలుగు యువత నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# సబ్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బుర్రా

● బుర్రా ను మర్యాదపూర్వకంగా కలిసిన పోలీసు సిబ్బంది





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శుక్రవారం సబ్ కలెక్టర్ విద్యాధరిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అంతకుముందు ఆర్ అండ్ బి అతిథి గృహంలో కందుకూరు డిఎస్పి ఏ శ్రీనివాసరావు, సీఐ నఫీస్,పట్టణ ఎస్సై ఆనంద భాస్కర్, రూరల్ ఎస్సై, నియోజకవర్గంలోని ఎస్ఐలు ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# పట్టణంలో ప్రముఖులను కలుస్తున్న బుర్రా



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు వైయస్సార్సీపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శుక్రవారం పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రముఖులను, డాక్టర్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రముఖ డాక్టర్ శివకుమార్ రెడ్డిని, సాకేత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. డాక్టర్ అజ్మల్ల హుస్సేన్ ను, డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ దివి లింగయ్య నాయుడును, నగరంలోని కొంతమంది ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసి తాను కందుకూరు నియోజకవర్గం నుంచి వైయస్సార్సీపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనకు మద్దతు తెలపాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోవైయస్ఆర్సీపీ నాయకులు గణేశం గంగిరెడ్డి, పట్టణ వైయస్సార్సీపీ అధ్యక్షులు షేక్ రఫీ, నగళ్ళ నారయ్య, షేక్ రహీం, ముప్పవరపు కిషోర్, దాసరి మాల్యాద్రి, డబ్బుగొట్టు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్..

● బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్..

● ప్రశాంతమైన వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాము: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్..



**బాపట్ల, కలంకౌంటర్ :** ప్రశాంతమైన వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే విధంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని బాపట్ల జూనియర్ కళాశాల, సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించినారు. పరీక్షా కేంద్రాల చుట్టూ వున్న పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించినారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్స్, ఇతర అధికారులు అనుసరించవలసిన నిబంధనలపై పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు ఉండరాదన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 సి.ఆర్.పి.సి. అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకూడదన్నారు. తగిన ఎస్కార్ట్ తో ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో ప్రవేశించే విద్యార్థులు, ఇన్విజిలేటర్ లను, ఇతర సిబ్బందిని తరువుగా తనిఖీ చేసి మొబైల్ ఫోన్ లు, స్మార్ట్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు వారికి కేటాయించిన విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమైనయని 18వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. బాపట్ల జిల్లాలో మొత్తం 35 పరీక్షా కేంద్రాలలో సుమారు 20,000 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్నారన్నారు. బాపట్ల పట్టణంలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ షాపులను, ఇంటర్నెట్ సెంటర్లను ముగించడం జరిగిందన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ప్రవేశించే విద్యార్థులను, ఉపాధ్యాయులను మరియు ఇతర సిబ్బందిని తనిఖీ చేసి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచెస్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా పోలీస్ శాఖ నుండి పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీ తో పాటు ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జున రావు , బాపట్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీపురం హరిహర క్షేత్రాన్ని దర్శించిన మంత్రి తానేటి వనిత






**దేవరపల్లి,కలంకౌంటర్ :** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన హరిహర క్షేత్రాన్ని రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత సందర్శించారు. హరిహర క్షేత్రంలోని శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం, శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం, అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ముందుగా అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు వారికి స్వామి వారి శేషవస్త్రాలను కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలికారు. ఆ తర్వాత జ్ఞాపికలను, ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో హోంమంత్రి మొక్కను నాటారు.

# వైసీపీలోకి టీడీపీ సీనియర్ నేత సతీష్ కుమార్ రెడ్డి



**అమరావతి,కలంకౌంటర్ :** సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో పులివెందుల టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ఎస్.వి.సతీష్ కుమార్ రెడ్డి శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సతీశ్ కుమార్ రెడ్డికి వైసీపీ కండువా కప్పిన సీఎం జగన్ ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాశ్ రెడ్డి కూడా పాల్గొన్నారు. 2014, 2019 ఎన్నికల్లో సతీశ్ కుమార్ రెడ్డి టీడీపీ అభ్యర్థిగా పులివెందులలో సీఎం జగన్ పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అంతకుముందు 2004, 2009లో సతీశ్ కుమార్ రెడ్డి దివంగత వైఎస్సార్ చేతిలో ఓడిపోయారు. 2011లో టీడీపీ తరఫున కడప స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. శాసనమండలికి డిప్యూటీ చైర్మన్ గానూ వ్యవహరించారు. ఆయన 2020లో టీడీపీకి రాజీనామా చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్.అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు

# రసవత్తరంగా మంగళగిరి వైసీపీ సీటు

**అమరావతి, కలంకౌంటర్ :** మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల కూతురు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కోడలు తెరపైకి అభ్యర్థి పేరు నేడు ముఖ్యమంత్రిని కలిసిన మురుగుడు లావణ్య ముఖ్యమంత్రి కార్యలయం నుంచి పిలుపు రావటంతో మురుగుడు హనుమంతరావు, కాండ్రు కమల, ఆర్కే, మురుగుడు సత్యం, మురుగుడు లావణ్య లావణ్యను ఆప్యాయంగా పలకరించిన జగన్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో చివరి ఘట్టంకు వచ్చినట్టు సమాచారం నేడు లేదా రెండు రోజుల్లో ప్రకటన ఉండే అవకాశం అభ్యర్థి విషయంలో ఫైనల్ స్టేజ్ కు వచ్చిన వైసీపీ అధిష్టానం. ఇక సస్పెన్స్ కు తెరపడే అవకాశం



# జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి - ఎల్ చెంచమ్మ



**ఉలవపాడు, కలంకౌంటర్ :** మండలంలోని భీమవరం రెండవ సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరిగినది ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ఎల్ చెంచ మ్మ మాట్లాడుతూ కార్యక్రమం గతంలో ప్రతి సచివాలయంలో జరిగిందని తెలిపారు. ఈ గ్రామ ప్రజలు మెరుగైన ఆరోగ్య సేవలను ఈ వైద్య శిబిరంలో పొందవచ్చని తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈవో ఎం వి వి ప్రసాద్ రావు మాట్లాడుతూ ఈ ఆరోగ్య శిబిరానికి భీమవరం సమీప పాఠశాలల విద్యార్థులు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్నారని తెలిపారు ఇలాంటి క్యాంపుల ద్వారా ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవలసిన పరిస్థితి ఉండదని ఈ క్యాంపుల్లో పరీక్ష చేయించుకుంటే ఆరోగ్యకరంగా ఉంటారని తెలియజేశారు ఈ క్యాంపు కి విచ్చేసిన డాక్టర్ మాట్లాడుతూ వచ్చిన పేషెంట్లు అందరికీ వివిధ పరీక్షలు నిర్వహించి మంచి మందులు అందజేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తల స్టాల్ ఎంతో ఆకట్టుకున్నది ఈ క్యాంపులో మందులు అందజేసే స్టాల్ ఆరోగ్య కార్యకర్తలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రెటరీ లు వెల్ఫేర్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది నిర్వహించారు

# కొత్త పెట్టుబడులు రాకపోగా ఉన్నవి తరిమేస్తున్నారు

- టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం,కలంకౌంటర్ :** ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పాలనలో యువత తీవ్రంగా నష్టపోయిందని, ప్రత్యేక హోదా తెచ్చి ఉపాధి అవకాశాలు పెంచుతామని చెప్పారని, ఎక్కువ మంది ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి హోదా తెస్తామని జగన్ మాయ మాటలు చెప్పారని టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు విమర్శించారు. శుక్రవారం శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 22 మంది ఎంపీలను గెలిపిస్తే హోదాపై పార్లమెంట్‌లో ఒక్క మాట మాట్లాడలేదని ఆరోపించారు. పార్లమెంట్‌లో టీడీపీ ఎంపీలుగా తాము పోరాటం చేసామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయగలరా? అని ప్రశ్నించారు. ఎన్నికల నేపథ్యంలో మెగా డిఎస్సీకి బదులు దగా డీఎస్సీ తీశారని, అధికారం వుందికదా అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు. ఐదేళ్లలో ఒక్క యువకుడికీ ఉద్యోగం ఇవ్వలేదని మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, కియా, సెల్ కాన్ వంటి సంస్థలు తెచ్చామన్నారు. వైసీపీ పాలనలో కొత్త పెట్టుబడులు రాకపోగా ఉన్నవి తరిమేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ వైఖరి కారణంగా లులూ మాల్, ఆధాని డేటా సెంటర్ వెళ్ళిపోయాయన్నారు. యువతను మళ్ళీ మోసం చేయటానికి సీఎం జగన్ కొత్త నాటకాలు ప్రారంభిస్తున్నారని, మూడు రాజధానుల పేరిట ప్రజలను మోసం చేశారని, ఏపీ నిరుద్యోగ, డ్రగ్స్, క్రైం కేపిటల్‌గా మారిందన్నారు. దేశంలో ఎక్కడా గంజాయి పట్టుబడ్డా దాని మూలాలు ఏపీలో ఉంటున్నాయని, క్రిమినల్‌ను సీఎం చేసినందుకు రాష్ట్ర పరువు పోతోందని, పంజాబ్‌కు మించిన డ్రగ్స్ కేపిటల్‌గా రాష్ట్రం తయారైందని రామ్మోన్ నాయుడు వ్యాఖ్యానించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని రాష్ట్రంలో క్రిమినల్స్ రెచ్చిపోతున్నారని, ఓ దళితుణ్ణి హత్య చేసి డెడ్ బాడీని ఇంటికి పర్సల్ చేశారన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే టీడీపీ జనసేన కూటమి రావాలన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్ అని, యువత ఆలోచించి భవిష్యత్ కోసం ఓటు వేయాలని పిలుపిచ్చారు. వైసీపీ నేతల ఒత్తిళ్లకు యువత లొంగవద్దని రామ్మోహన్ నాయుడు సూచించారు.

# టీడీపీ కార్యకర్త కూతురికి ఎన్టీఆర్ ట్రస్టులో ఉచిత విద్య

- భరోసా ఇచ్చిన చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి




**యలమంచిలి,కలంకౌంటర్ :** తెలుగుదేశంపార్టీ కార్యకర్త కూతురికి ఉచిత విద్య అందిస్తానని నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, కాకర్లపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త వాస అప్పారావు కుటుంబాన్ని భువనేశ్వరి శుక్రవారం పరామర్శించారు. అప్పారావు కూతురు సునీత చదువుపట్ల చాలా ఆసక్తిగా ఉందని, ఆర్థిక సమస్యల వల్ల చదువులో ముందుకు వెళ్లలేకపోతోందని కుటుంబ సభ్యులు భువనేశ్వరికి వివరించారు. వెంటనే భువనేశ్వరి స్పందించి కార్యకర్త కూతురు సునీతకు ఎన్టీఆర్ ట్రస్టు నుండి ఉచిత విద్య అందిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అప్పారావు కూతురు సునీతకు ఉచిత విద్య, వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని భువనేశ్వరి తెలిపారు. తనకు ఉచిత విద్యను అందిస్తానని చెప్పిన భువనేశ్వరికి సునీత, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభించిన పేర్ని కిట్టు




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** 16 వ డివిజన్ లో గడప గడప నిధులతో డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించిన మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జి పేర్ని కృష్ణమూర్తి.

# వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం, వాసవి కళ్యాణ్ సదన్ శంకుస్థాపన

- శంకుస్థాపన లో పాల్గొన్న పీఠాధిపతులు
- శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు దేవకి




**కనిగిరి, కలంకౌంటర్ :** కనిగిరి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం పునర్నిర్మాణం, వాసవీ కళ్యాణ సధన్ నూతన నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలో దశాబ్దాల క్రితం కొలువుదీరిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిని భక్తులు పూజిస్తూ వస్తున్నారు. ఆర్యవైశ్యుల ఇలవేల్పు, ఆరాధ్యదైవమైన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానానికి విశిష్ట చరిత్ర ఉన్నది. వేలాది మంది భక్త జనంతో పూజలందుకుంటున్న వాసవీ అమ్మవారు కొలువు దీరిన ఈ దేవస్థానాన్ని పునర్నిర్మించాలని, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు నేతృత్వంలోని కమిటీ సంకల్పించింది. ఈ బృహత్తర కార్యక్రమానికి తాము సైతం అంటూ ఆర్యవైశ్యులు ముందుకు వచ్చారు. ఆలయాన్ని అత్యద్భుతంగా, రాతి కట్టడంతో తీర్చిదిద్దాలని కమిటీ నిర్ణయించింది. వాసవి సత్ర సముదాయము అధ్యక్షునిగా దేశ వ్యాప్తంగా వాసవీ సత్రాలను సమర్థవంతంగా నడుపుతున్న దేవకి వెంకటేశ్వర్లు చొరవతో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం పునర్నిర్మాణంతో పాటు వాసవీ కల్యాణ సధన్ నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం 11 గంటల 49 నిమిషాలకు శాస్త్రోక్తంగా శంకుస్థాపన జరిగింది. అత్యంత వైభవంగా జరిగిన ఈ మహోత్సవానికి భారత ధర్మ దేవత బిరుదాంకితులు, శ్రీశైవ క్షేత్ర పీఠాధిపతులు శివ స్వామీజీ, శివ కేశ పీఠం చైతన్య తపోవన్ సంస్థాపకులు పూజ్య శ్రీశ్రీశ్రీ మాతా శివానంద సరస్వతి, తెనాలి శ్రీ విద్యా పీఠం పీఠాధిపతి పరమపూజ్య శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామి, మునుగోడు సిద్ధ జ్ఞాన ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సుద్ద చైతన్యానంద స్వామి గారు విశిష్ట అతిథులుగా విచ్చేశారు. ఈ మహోత్సవ ఘట్టాన్ని అత్యంత కమనీయంగా నిర్వహించడానికి దేవస్థానం కమిటీ గౌరవాధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు దేవకి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కొలిపర్తి వెంకటస్వామి, కోశాధికారి బచ్చు వెంకట రమేష్ ల పర్యవేక్షణలో అమోఘమైన రీతిలో ఏర్పాట్లు చేసారంటూ సర్వత్రా ప్రశంసలు వెలువడ్డాయి. దేవస్థానం పునర్నిర్మాణానికి సహకరిస్తున్న దాతలు, ఆర్యవైశ్య సోదరీ సోదరులకు దేవకి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా కనిగిరి పట్టణంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి ఆర్యవైశ్య సోదరీ సోదరులు అశేష సంఖ్యలో తరలిరావడంతో కనిగిరి పురవీధులు శోభాయమానంగా మారాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికిగౌరవాధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి తో పేర్ని కిట్టు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** పామర్రులో జరిగిన జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ తో మచిలీపట్నం వైసీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు).

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com